క్లుప్తంగా

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఖలీల్‌వాడి: దళారులు కల్లబొల్లి మాటలు చెప్పి పంట ధరను తగ్గించే యత్నం చేస్తారని, రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట అన్వేష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎర్రజొన్నకు వ్యాపారులు ప్రారంభంలో రూ.4200 ఇచ్చి, ప్రస్తుతం రూ.3800 చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతుల అవసరాలను గమనించి ధర తగ్గించి కొనుగోలు చేసే పనిని వ్యాపారులు మానుకోవాలని, లేకుంటే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. రైతులు ధర కోసం ఐక్యంగా ఉంటేనే మంచి ధర వస్తుందని, తొందరపడి విక్రయించవద్దని తెలిపారు.

ఆకట్టుకున్న క్రాఫ్ట్ మేళా



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని విజయ్ హైస్కూల్లో బుధవారం ఫుడ్‌ఫెస్ట్, క్రాఫ్ట్ మేళా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రాజెక్టులను, ఆహార పదార్థాలను పాఠశాల కార్యదర్శి అమృతలత పరిశీలించారు. సిబ్బంది లలితాదేవి, తారాచౌదరి, విజయలక్ష్మి, ప్రభాదేవి, వసంత, సుజాత పాల్గొన్నారు.

'గృహజ్యోతి'ని సద్వినియోగం చేసుకోవాలి



సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో డీఈ ఉత్తమ్‌జాడే సూచించారు. మండల కేంద్రంలో బుధవారం గృహజ్యోతి నమోదు వివరాలను ఆయన పరిశీలించారు. అనంతరం డీఈ మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకం కోసం రీడింగ్‌కు వచ్చిన సిబ్బందికి రేషన్ కార్డు నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, ఫోన్ నెంబర్ వివరాలను సమర్పించాలని తెలిపారు. సిబ్బంది రాజశేఖర్, చంద్రశేఖర్, సుధాకర్ ఉన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో గల కప్పలవాగుపై బుధవారం హైలెవల్ వంతెన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇటీవల ఎమ్మెల్యే భూపతిరెడ్డి పనులకు శంకుస్థాపన చేయగా.. కాంట్రాక్టర్ నిర్మాణ పనులను ప్రారంభించారు. వీడీసీ ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. సంతోష్‌రెడ్డి, రాములు, భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు



నిజామాబాద్‌నాగారం: యువత హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుతో ఉపాధి అవకాశాలను సాధించవచ్చని రియాన్ హోటల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పదోతరగతి, ఇంటర్ చదివిన విద్యార్థులు వన్ ఇయర్ డిప్లొమా కోర్సులో అడ్మిషన్ తీసుకోవచ్చని అతి తక్కువ ఫీజుతో, 100 శాతం ప్లేస్మెంట్ కల్పిస్తున్నామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్థ ప్రతినిధులు జగన్ అనుప, మహేందర్, కిషోర్ ఉన్నారు.

రమాబాయికి ఘన నివాళి



సుభాష్‌నగర్: నగరంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం బీఆర్ అంబేడ్కర్ సతీమణి మాతా రమాబాయి అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రమాబాయి చిత్రపటానికి బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పూలమాలలు వేసి, ఘన నివాళ్లు అర్పించారు. నాయకులు రాజేశ్వర్, సందీప్ కుమార్, మేరపాటి ప్రతాప్, పీసరి ప్రతాప్, రాహుల్ పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో రమాబాయి జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా రమాబాయి చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు అనంపల్లి ఎల్లయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. వినయ్, కిష్టయ్య, నాగరావు, గంగాధర్, రాజేందర్ ఉన్నారు.

ప్రభుత్వ బడుల అభివృద్ధికి కృషి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- 38వ డివిజన్‌లో 'గావ్ చలో అభియాన్'



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే



దుబ్బ హైస్కూల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని ప్రభుత్వ బడుల అభివృద్ధికి కృషి చేస్తానని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తానని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని 38వ డివిజన్‌లో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో 'గావ్ చలో అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దుబ్బ హైస్కూల్‌ను సందర్శించి మౌలిక వసతులు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ట్రస్ట్ ద్వారా వసతులు కల్పిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ప్రభుత్వ బడుల సమస్యలపై ఇన్‌చార్జి మంత్రితో మాట్లాడి, నియోజకవర్గ నిధుల ద్వారా పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం డివిజన్‌లో ఎల్లమ్మ ఆలయాన్ని స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దళితబస్తీలో గంగయ్య అనే వ్యక్తి ఇంట్లో తేనీటి విందులో పాల్గొని, స్థానికులతో మాట్లాడారు. బీజేపీ నాయకులతో సమావేశమై కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అర్బన్‌లో అత్యధిక ఓట్లు బీజేపీ అభ్యర్థికి వచ్చేలా కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. దేశంలోనే నిజామాబాద్ పార్లమెంట్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రధాని మోదీకి బహుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, భరత్ భూషణ్, గడ్డం రాజు, కార్పొరేటర్ పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, నాయకులు రంజిత్, భాస్కర్ శివనూరి, బట్టికారి ఆనంద్, రాజేందర్, గట్ల గంగాధర్, భగత్ పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నగరంలో ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి క్యాలెండర్, డైరీలను ఎమ్మెల్యే ధన్‌పాల్ ఆవిష్కరించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. పుల్గం మోహన్, శ్రీనివాస్, టపోషాద్రి, నాగోళ్ళ లక్ష్మీనారాయణ, భాస్కర్ శివనూరి, బట్టికిరి ఆనంద్, చింతకాయల రాజేందర్, గట్ల గంగాధర్, రామడుగు భగత్, తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ ఎమ్మెల్యేకు వినతి..

ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను జిల్లా జాగృతి అధ్యక్షుడు అవంతిరావు కలిసి వినతిపత్రం అందజేశారు. అసెంబ్లీలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసువచ్చి మద్దతు ఇవ్వాలని కోరారు. నాయకులు లక్ష్మీనారాయణ భరద్వాజ్, నరాల సుధాకర్, సుకుమార్, సాయికృష్ణ, జైపాల్ పాల్గొన్నారు.

ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



కాంగ్రెస్‌లో చేరుతున్న యువకులు

నిజామాబాద్ రూరల్: ప్రజలకు అన్నివిధాలుగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని చక్రధర్‌నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, యువకులు బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే భూపతిరెడ్డి నివాసానికి తరలివెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 50 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్నివర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్క సుమన్‌కు బుద్ధి చెబుతాం



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



నగరంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నేతలు

డిచ్‌పల్లి: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు కాంగ్రెస్ కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని డిచ్‌పల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో బాల్క సుమన్‌ను ప్రజలు ఓడించినా బుద్ధి రాలేదన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోవాలని డిచ్‌పల్లి ఎస్సై మహేష్‌కు ఫిర్యాదు చేశారు. నాయకులు ధర్మాగౌడ్, వాసుబాబు, చాకటి మురళి, సాయిరెడ్డి, ఇబ్రహీం, అంతరెడ్డి నర్సయ్య, జగదీష్, రఘు, బలరాం, వెంకటేష్, లక్ష్మణ్, ఏగొండ, దత్తాద్రి, అమీర్‌అలీ, భాస్కర్, వెంకట్‌రెడ్డి, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో..

ఖలీల్‌వాడి: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం నగరంలోని నాలుగో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో రెడ్డి సంక్షేమ సంఘం 369 సభ్యులు ఫిర్యాదు చేశారు. సంఘ ప్రతినిధులు నాగిరెడ్డి, విజేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, గంగారెడ్డి, జితేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి ఉన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు, నాయకులు సైతం మూడో టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుభాష్ జాదవ్, సాయిలు, నావత్ రమేష్ ఉన్నారు.

సంక్షిప్తం

నడిపల్లి జీపీ పాలకవర్గానికి సన్మానం



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో బుధవారం సర్పంచ్ కులాచారి సతీష్‌రావు, వార్డు మెంబర్లను జీపీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు సన్మానించారు. సిబ్బంది రజత్, రాము, సంతోష్, బాబా పాల్గొన్నారు.

జీపీ ప్రత్యేకాధికారికి..

సిరికొండ: మండలంలోని మైలారంలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్‌ను గ్రామ కాంగ్రెస్ నాయకులు బుధవారం సన్మానించారు. నాయకులు గడ్డల గంగాదాస్, శ్రీమంతుల దేవేందర్, బంగ్లా నర్సారెడ్డి, కై రి కిషన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థినికి..

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని ఆకాంక్ష బోంస్లే ఇటీవల ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొని బెస్ట్ క్యాడేట్ క్యాటగిరిలో వెండి పతాకం సాధించింది. దీంతో విద్యార్థినిని బుధవారం ప్రిన్సిపల్ శ్రీరామ్ కుమార్, సిబ్బంది సన్మానించారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో బుధవారం నిజామాబాద్ జిల్లా వైద్య ప్రజారోగ్యహెచ్-1 యూనియన్ క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ ఆవిష్కరించారు. యూనియన్ ప్రతినిధులు కర్నాటి సాయిరెడ్డి, రాజశేఖర్, రవీందర్, రవిచందర్, రవి పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో...



ఖలీల్‌వాడి: నగరంలో బుధవారం ఎక్సైజ్ అండర్ ప్రొహిబిషన్ జిల్లా సంఘం క్యాలెండర్, డైరీలను డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్ దశరథం ఆవిష్కరించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి చంద్రమోహన్, తదితరులు ఉన్నారు.

11న పీఆర్టీయూ సమావేశం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని శంకర్‌భవన్ పాఠశాలలో ఈనెల 11న పీఆర్టీయూ తెలంగాణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు కృపాల్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని కోరారు.

విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేట్ ఇన్‌స్ట్యూషనల్ ట్రైనర్ కృష్ణ ప్రసాద్, జీఎస్ రావు, ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్‌లో కర్పూరి ఠాగూర్ జయంతి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో భారత చత్రపతి పూలే జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భారతరత్న, సోషలిస్టు నాయకుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్ జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు శ్రీకాంత్, సూర్యప్రకాష్, మల్లేశం, బాలాజీ, జనార్దన్, ఉపేందర్, నరేందర్, వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సిరికొండ: మండలంలోని కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ స్వప్న బుధవారం తెలిపారు. ఈ నెల 10నుంచి ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థినులు అక్షయ, సంధ్యరాణి పాల్గొంటారని తెలిపారు.

తెయూ సమాచారం

కఠిన చర్యలు తీసుకోవాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ హాస్టల్స్ మెస్‌బిల్లుల్లో అవకతవకలకు పాల్పడిన అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెయూ ఎన్ఎస్‌యూఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు రిజిస్ట్రార్ యాదగిరి దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసన తెలిపారు. నాయకులు బానోత్‌సాగర్‌నాయక్, చౌదరపల్లి మహేష్, అభినయ్, రాము, రవి, బాలాజీ, పావని, పవిత్ర, దివ్య, నందిని, రుచిత, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి



తెయూ(డిచ్‌పల్లి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం కలెక్టరేట్‌లో ఏవో ప్రశాంత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు శివ అమృత్, సాయికుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

9న మెగాజాబ్‌మేళా

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని నాందేవ్‌వాడలో గల వాగ్దేవి డిగ్రీకళాశాలలో ఈనెల 9న టైమ్స్ ప్రో కంపెనీ ఆధ్వర్యంలో వివిధ ఉద్యోగాల కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్లేస్మెంట్ అధికారి రవీందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఐసీఐసీఐ, యూనిటి, ఆక్సిస్ బ్యాంక్, ఫ్లిప్కార్ట్ తదితరు కంపెనీలలో వివిద రకాల ఉద్యోగాల కోసం 9న ఉదయం 9గంటలకు ఇంటర్వ్యూలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు 26 సంవత్సరాలలోపు, డిగ్రీపాసై ఉండాలన్నారు. ఆసక్తిగలవారు టెన్త్, ఇంటర్, డిగ్రీ మెమోలతో పాటు ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవలన్నారు. వివరాలకు 9000582809 సంప్రదించాలన్నారు.

దోమల బెడదను నివారించాలి



సిరికొండ: గ్రామాల్లో తీవ్రంగా నెలకొన్న దోమల బెడదను నివారించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ నాయకులు కోరారు. ఈమేరకు వారు బుధవారం తహసీల్దార్, రావుట్ల గ్రామ ప్రత్యేకాధికారి రవీందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు బాబన్న, దామోదర్, రమేష్, బాలకిషన్, రమేష్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అన్నపూర్ణేశ్వరి దేవి ఉత్సవాలు



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ శివారులోగల బోడగుట్ట త్రీహిల్స్ అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయం ఉత్సవాలు నేడు ప్రారంభం కానున్నాయి. ఈమేరకు నిర్వాహకులు ఆలయాన్ని ముస్తాబు చేశారు. రెండు రోజులు జాతర నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. 9న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నామన్నారు. జాతరలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

వైద్యారోగ్య శాఖలో డిప్యుటేషన్లు రద్దు

నిజామాబాద్‌నాగారం: జిల్లా వైద్యారోగ్య శాఖలో డిప్యుటేషన్లు రద్దు చేశారు. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, డీఎంహెచ్‌వోకు ఆదేశాలు జారీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో ఏళ్ల తరబడిగా చాలా మంది ఉద్యోగులు విధులకు రాకున్న దుమ్మాలు కొడుతూ కాలం వెల్లదీస్తున్నారు. మరికొంత మంది ఉద్యోగులు ప్రతి నెల మామూళ్లు ఇచ్చి డిప్యుటేషన్లలో కొనసాగుతున్నారు. దీనిపై సాక్షిలో కథనాలు వెలువడటంతో కార్యదర్శి క్రిస్టినా డిప్యుటేషన్లను రద్దు చేయాలని ఆదేశాలు జారీచేశారు. గురువారం పూర్తిస్థాయిలో రద్దు కానున్నాయి. 40 నుంచి 80 మంది వరకు డిప్యుటేషన్లలో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి





డిచ్‌పల్లిలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారులు.. ధర్మారం గ్రామంలో..



కంజర్ గ్రామంలో..

డిచ్‌పల్లి/ఇందల్వాయి/మోపాల్/నిజామాబాద్‌రూరల్: ప్రజలందరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డీఎల్‌పీవో నాగరాజు సూచించారు. రూరల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో బుధవారం ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా పారిశుధ్య పనులు చేపట్టారు. రూరల్ మండలంలోని ధర్మారం గ్రామంలో డీఎల్‌పీవో నాగరాజు ఆధ్వర్యంలో జీపీ కార్మికులు పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామ ప్రత్యేక అధికారులు పారిశుధ్య వారోత్సవాల్లో పాల్గొని గ్రామాలను శుభ్రంగా ఉంచాలన్నారు. డిచ్‌పల్లి మండలం నడిపల్లిలో చేపట్టిన పనులను మండల ప్రత్యేకాధికారి రాజేందర్, ఎంపీడీవో గోపిబాబుతో కలిసి పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ.. ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను అన్ని గ్రామాల్లో సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇందల్వాయి మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన పారిశుధ్య పనులను ఎంపీడీవో రాములు నాయక్ పరిశీలించారు. మోపాల్ మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన పారిశుధ్య పనులను మండల ప్రత్యేకాధికారి సంజీవ్‌కుమార్ పరిశీలించారు. ఎంపీడీవో లింగంనాయక్ మోపాల్, కంజర్, కులాస్‌పూర్ గ్రామాలను సందర్శించారు. డిచ్‌పల్లి ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, జీపీ కార్యదర్శులు నిట్టు కిషన్‌రావ్, వెంకటరమణ, సిబ్బంది రజత్‌కుమార్, రాము, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు ప్రశ్నించేతత్వం అలవర్చుకోవలని పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ అన్నారు. నగరంలోని గిరిరాజ్ కళాశాలలో బుధవారం 'విద్యారంగ సమస్యలు-కర్తవ్యాలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. విద్యార్థులందరూ తమ అకాడమిక్ చదువులతో పాటు సమాజాన్ని కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రశ్నిస్తేనే సమాజ మార్పు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు. శ్యాంకుమార్, గణేష్, అషుర్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఇన్‌చార్జి చైర్మన్‌గా గంగారాం

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) చైర్మన్ గజవాడ జైపాల్ తన పదవికీ రాజీనామా చేయడంతో బుధవారం వైస్ చైర్మన్ కుమ్మరి చిన్న గంగారాంను ఇన్‌చార్జి చైర్మన్‌గా నియమిస్తూ డీసీవో శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి చైర్మన్ ఎన్నికలు నిర్వహించే వరకు ఆయన బాధ్యతలు నిర్వహిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని స్కాలర్స్ హైస్కూల్‌లో బుధవారం సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కృష్ణవేణి, సంస్థ సభ్యులు రాజేంద్ర కుమార్, విక్రమ్, ప్రశాంత్, వినోద్, ప్రవీణ్ కుమార్, సౌజన్య, అక్షయ, వైద్యుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,350	వెండి (కిలో)	74,600
22 క్యారెట్స్	59,338		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	15	30	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	30	50
పుదీనా	25	50	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	50	80			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	యాత్ర-2 (తెలుగు) 1.20, 4.20, 7.30, 10.30
స్క్రీన్-3	హనుమాన్ (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు) - 12.20, 6.50, ఫైటర్ (హిందీ) -3డీ- 3.15, 9.45
స్క్రీన్-2	ఫైటర్ (హిందీ) -3డీ- 11.45, హనుమాన్ (హిందీ) -3.20, 6.40, 10.00
స్క్రీన్-3	యాత్ర-2 (తెలుగు) - 10.30, 1.25, 4.20, 7.15, 10.10
స్క్రీన్-4	కెమెరామెన్ (తెలుగు) 12.45, 6.45, అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (తెలుగు) - 10.00
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	కిస్మత్ (తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం (తెలుగు)
విజయ్	అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు)- 11.15, 6.15; యాత్ర-2 (తెలుగు) - 2.15, 9.15